ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం వైసీపీ లక్ష్యం

పిఎస్ఎఫ్ఎల్ ఈడీ పిల్లా జగన్మోహనరావు

విశాలాంధ్ర-విజయనగరం: ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌఖర్యం అందించడమే లక్ష్యం గా పనిచేయాలని ఎపి ఫైబర్ ఎక్జిక్యూటివ్ డైరక్టర్ పిల్లా జగన్మోహనరావు అన్నారు. విజయనగరం జిల్లా పరిషత్ సమావేశమందిరం లో ఆయన జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎ.పి ఫైబర్ కేబుల్ ఆపరేటర్ లతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన రెడ్డి ఆదేశాలమేరకు ఎ.పి ఫైబర్ గ్రిడ్ ను మరింత విస్తృతం చేసి, పటిష్టం చేసామని అన్నారు. ప్రతి గ్రామ సచివాలయం కు ఫైబర్ లైన్ లు వేసామని, అక్కడ ఆప్టికల్ లైన్ ట్రాన్సిమిటర్ ల ను అమర్చనున్నట్టు తెలిపారు. దీనివలన మారు మూల గ్రామీణ ప్రాంతం లోని గ్రామ సచివాలయాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, స్కూల్స్ కి, ఆస్పత్రి లకు, ఆయా గ్రామాల్లోని ఇళ్లకు ఇంటర్నెట్ సౌఖర్యం అందుబాటు లోకి వస్తుందన్నారు. రాష్ట్రంలో ఏ.పి ఫైబర్ మాత్రమే టి.వి.ఛానల్స్, ఇంటర్నెట్, టెలిఫోన్ సౌఖర్యాలతో కూడిని ట్రిపుల్ ప్లే సర్వీ సులను అత్యంత నాణ్యంగా అందిస్తున్నామన్నారు. భవిష్యత్ లో 80లక్షల ఇళ్లకు సర్వీసులు అందివ్వడానికి లక్ష్యం ఏర్పరుచుకున్నామన్నారు. ఈ సంధర్బంగా కేబుల్ ఆపరేటర్ లు నెట్‌వర్క్‌లో ఎదురవుతున్న బిల్లింగ్ సమస్యలు, సాంకేతిక సమస్యలు, నెట్ వర్క్ విస్తరణకు కావలసిన పరికరాలు అవశ్యకతను ఇ.డి. జగన్మోహనరావు దృష్టికి తీసుకువెళ్లారు. కేబుల్ ఆపరేటర్ ల సమస్యలు పరిష్కరించి, సూచనలు పరిగణనలోకి తీసుకుంటామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆయన తో పాటు జిల్లా మార్కెటింగ్ మేనేజర్ పిళ్ళా సతీష్, టెక్నికల్ మేనేజర్ షణ్ముఖ్ ఎంటర్ప్రిసెస్ మేనేజర్ సాయి బిల్లింగు మేనేజర్ రాం‌శ్రీనివాస్ ఫైబర్ ఇంచార్జి జనార్ధన్ ఎంటర్ప్రిసెస్ చంద్రశేఖర్, రవి,రమేష్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన కేబుల్ ఆపరేటర్ లు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

జిల్లాలో పరిశ్రమలు మూతపడుతున్న పట్టించుకోరా?

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాల నుండి దేశాన్ని కాపాడుకోవాలంటే ఐక్య ఉద్యమాలకు సిద్ధంకావాలని, జిల్లాలో పరిశ్రమలు మూతపడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వరరావు అన్నారు. ఆదివారం సిపిఐ అమర్ భవన్ లో జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, విజయనగరం, మన్యం జిల్లాల ఇన్చార్జ్ జి ఈశ్వరయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి జిల్లాల సమన్వయ కర్త కామేశ్వరరావు హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలనుండి భారతదేశాన్ని కాపాడుకోవాలంటే ఐక్య ఉద్యమాలకు సిద్ధంకావాలన్నారు. ప్రజలకోసం, ప్రజా హక్కుల కోసం అనేకమంది ప్రాణ త్యాగాలు ఘనత సిపిఐకే దక్కిందన్నారు. జిల్లాలో అనేకమందికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత మన పార్టీకే దక్కిందన్నారు. రాష్ట్రంలో జగనన్న కాలనీ అని చెప్పి 32 లక్షల ఇల్లు మంజూరు చేశామని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లెక్కలు చెబుతుందని, అయితే వాటి సిమెంటు, ఇసుక ఉచితంగా ఇవ్వడం తో పాటు నిర్మాణం వ్యయం కింద రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు సార్లు మంత్రి పదవి చేపట్టిన బొత్స సత్యనారాయణకు పరిశ్రమలు మూతపడుతున్నప్పటికీ పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. తోటపల్లి ప్రాజెక్టు ఆంధ్ర రిజర్వాయర్ కనీసం మరమ్మత్తులు పనులు చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అనంతరం జిఈశ్వరయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీలన్నీ నరేంద్ర మోడీ ప్రభుత్వంపై ఉద్యమించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా చేస్తున్న ప్రతిపోరాటంలో గ్రామస్థాయిలో సైతం ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్య దర్శులు బుగత అశోక్, అలమండ ఆనందరావు కార్యవర్గ సభ్యులు ఎస్ రంగరాజు, కోట అప్పన్న, నాగభూషణం, మద్దికృష్ణ, పి కృష్ణమూర్తి,బుగత పావని, బాయి రమణమ్మ, అరుణకుమారి పాల్గొన్నారు.

80 మంది ఆటోడ్రైవర్లకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : రోడ్డు భద్రత వారోత్స వాలలో భాగంగా ఈరోజు చీపురుపల్లి మండల, చుట్టూ ప్రక్కల గ్రామల కు చెందిన వివిధ ఆటోడ్రైవర్లతో సి.ఐ సంజీవ్ రావు సమక్షంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం శ్రీ బాబుజీ హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం సుమారు 80మంది ఆటో డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ డిఎం హెచ్ఒ ప్రట్నాయక్, ఎం.డి. జనరల్ రవికిశోర్ మెడికల్ ఆఫీసర్, హాస్పిటల్ సూపరెండేంట్ కిషోర్ సిబ్బంది పాల్గొన్నారు.

నాటు బండిని ఢీకొని యువకుడు మృతి

విశాలాంధ్ర-పూసపాటిరేగ: తెల్లవారి నాలుగు గంటలకు డ్యూటీకి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుండి చిరు నవ్వుతో బయలుదేరిన కుమారుడిని మృత్యువు పొగమంచు రూపంలో కబలిస్తుందని గ్రహించని ఆ తల్లి రోదనతో విలపించింది. వివరాల్లోకి వెళ్తే పేరాపురం గ్రామానికి చెందిన సీలవలస సూరిబాబు హెచ్‌బిఎల్ బ్యాటరీస్ కంపెనీలో ఎన్ఎంఆర్ గా వర్క్‌చేస్తూ ఉదయాన్నే డ్యూటీ కోసమని తన టు వీలర్‌పై పేరాపురం నుండి పూసపాటిరేగ వెళ్లే సర్వీస్‌రోడ్లో దట్టమైన పొగమంచు కారణం గా ముందువెళ్తున్న ఎడ్లబండిని గుద్ది ఎడ్ల బండి వెనక భాగంలో ఉన్న చెక్క అతను చాతికి బలంగా గుద్దుకొనడంతో అక్కడి కక్కడే మరణించాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రశాంతంగా ముగిసిన కానిస్టేబుళ్ళ ఉద్యోగాల ప్రాధమిక పరీక్ష

-పరీక్షకు 20,569 మంది అభ్యర్థుల హాజరు - ఎస్పీ దీపిక

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెన్ పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు (ఎ.పి.ఎస్.ఎల్.పి.ఆర్.బి) ఆధ్వర్యంలో పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియామకాలకు 43 పరీక్షా కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన ప్రాధమిక వ్రాత పరీక్ష పట్టిష్టమైన భద్రత నడుమ ప్రశాంతంగా ముగిసాయి. జిల్లా ఎస్పీ ఎం.దీపిక పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. అభ్యర్థుల సౌకర్యార్థం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జె.ఎన్.టి.యు. జంక్షన్ వద్ద రెండు బస్సులను ఏర్పాటు చేసి, సుదూర ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థులను ఉచితంగా జె.ఎన్.టి.యు. పరీక్షా కేంద్రానికి తరలించారు. వ్రాత పరీక్ష ఉదయం 10 గంటలకు ప్రారంభమై, మధ్యాహ్నం 1గంటకు ముగిసింది. విజయనగరం, బొబ్బిలి, రాజాంలో మొత్తం 43 పరీక్షా కేంద్రాల్లో 21,626మంది అభ్యర్థులు ప్రాధమిక వ్రాత పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, వారిలో 20,569మంది హాజరయ్యారని, మరో 1,057 మంది హాజరుకాలేదని ఎస్పీ తెలిపారు. ఎస్పీ జె.ఎన్.టి.యు, సీతం,లెండీ, ఎం.వి.జి.ఆర్. ఇంజనీరింగు కళాశా లలను సందర్శించి, భద్రత ఏర్పాట్లును స్వయంగా పర్యవేక్షించి, సంబంధిత పోలీసు అధికారులకు ఎప్పటికప్పుడు భద్ర తాపరమైన సూచనలు చేసారు. అంతేకాక పరీక్షా కేంద్రాలను ఆకస్మి కంగా సందర్శించేందుకు ఫ్లైయింగ్ స్క్వాడ్ లను నియమించారు. ఈ ప్రాధమిక పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఎస్.ఎల్.పి.ఆర్.బి. అధికారుల ఆదేశాల మేరకు తదుపరి శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణలో విజయ నగరం డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ బి.మోహనరావు, డిటిసి డిఎస్పీ ఆర్. వీరకుమార్, దిశ మహిళా పిఎస్ డిఎస్పీ ఎం.వెంకటేశ్వర్లు, ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, సిఐలు కె.కె. వి.విజయనాథ్, బి.వెంకటరావు, ఎల్.అప్పలనాయుడు తదితరులు పాల్గొని భద్రతా ఏర్పాట్లు చేశారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్ళండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బొబ్బిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలుచేస్తున్న నవరత్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యేశంబంగి వెంకట చిన్న అప్పల నాయుడు పిలుపునిచ్చారు. పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పట్ట స్థాయి పార్టీ సర్వసభ్య సమావేశాన్ని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ పరిధిలో గల చైర్మన్,వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు,వైసీపీ నాయకులుతో కలిసి పట్టణ స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు,ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, వైస్ చైర్మన్లు గోళగాన రమాదేవి, చెలికాని మురళీకృష్ణ, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే తనయుడు వైసీపీ యువ నాయకులు శంబంగి శ్రీకాంత్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఇంటి గోపాలరావు, జేసిఎస్ కన్వీనర్ రేజేటి ఈశ్వరావు,పట్టణంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం శాఖ గ్రంధాలయంలో చదవడం-మాకిష్టం

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో తెర్లాం శాఖ గ్రంధాలయంలో ఆదివారం చదవడం-మాకిష్టం అనే కార్యమాన్ని నిర్వహించారు కార్యక్రమంకు అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ఎం.ఈ.ఓ ఎం.సత్యన్నారాయణ చే విద్యార్థులకు తెనాలి రామకృష్ణ కథలు పిల్లలకు చెప్పారు. చిల్డ్రన్స్ క్లబ్‌లో భాగంగా విద్యార్థుల కు క్విజ్‌పోటీలు నిర్వహించారు. కార్యక్రమంకు 10 మంది విద్యార్థులు పాల్గొన్నారని స్థానిక గ్రంధాలయ అధికారి సి. హెచ్ కృష్ణ మూర్తి విలేకరులకు తెలిపారు.

బొద్దాంలో అక్రమ నిర్మాణాలు! రెవిన్యూ అధికారుల చొరవతో నిలిచిన పనులు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని బొద్దాం గ్రామంలో ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఆదివారం అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో రెవెన్యూ అధికారులకు అందిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకొని పనులు నిలిపివేశారు. ఈ మేరకు రెవెన్యూ అధికారులు అందించిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ భర్త ఎర్రా సన్యాసిరావు విశాఖ ఎస్ కోట ఆర్అండ్‌బి. రహదారిలో శివాలయానికి ఎదురుగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరికి ఆనుకొని ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో షాపులు నిర్మాణం చేపడుతున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు తహసిల్దార్ ఎస్ కృష్ణంరాజు ఆదేశాల మేరకు పనులు నిలిపివేయించామని వీఆర్వో అప్పలరామ్ తెలిపారు. అయితే సర్పంచ్ భర్త జెడ్పీఉన్నత పాఠశాలకు అతి సమీపంలో ధాబా నిర్వహిస్తున్నట్లు అదే దాబాకి సంబంధించి ఇక్కడ షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణం చేపడుతున్నట్లు గ్రామస్తులు పలువురు అంటున్నారు.

పాఠశాల భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బడ్డుకొండ శంకుస్థాపన

విశాలాంధ్ర-భోగాపురం : ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పేర్కొన్నారు. అమటాం రావివలస గ్రామ పంచాయతీ అమటాం గ్రామములో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు మన బడి నాడు-నేడు ఫేజ్-2 లో భాగంగా సుమారు 65 లక్షల వ్యయంతో 5 అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు శంకుస్థాపన చేసారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉప్పాడ శివారెడ్డి,మండల వైసిపి కన్విసర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, జడ్పీటీసీ ప్రతినిధి పడాల భానుప్రకాశ్, వైస్ ఎం.పి.పి. రావాడ బాబు, పడాల శ్రీనివాసరావు,సవరవిల్లి సర్పంచ్ ఉప్పాడ విజయ్ భాస్కర్ రెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

26న నిర్వహించే ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొనండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా ఏపీరైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో ఈనెల 26న నిర్వహించే ట్రాక్టర్ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్య దర్శి మద్దిల రమణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ సూచించిన ప్రకారం మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, రైతులు, కౌలు రైతుల రుణాలను రద్దుచేయాలని, విద్యుత్ బిల్లును వెనక్కి తీసుకొని మోటార్లకు మీటర్లు బిగించడం వెంటనే నిలుపు దల చేయాలని, సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తామని రైతులు, కౌలు రైతులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సంక్షేమ పథకాలు అర్హులకి అందించడమే ప్రభుత్వ లక్ష్యం : రాజన్నదొర

విశాలాంధ్ర-మెంటాడ: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. ఆదివారం మీసాలపేట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో ఆయనను ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గూర్చి ఆయన అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామస్థులు ఆయనను ఘన స్వాగతం పలికారు. అనంతరం నెర్గా నిధులతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, జెడ్ పిటిసి అధికార ప్రతినిధి లెంక రత్నాకర్ నాయుడు,వైస్ ఎంపిపిలు సారిక ఈశ్వరరావు పొట్టంగి దుర్గ, ఎంపిడిఓ పి త్రివిక్రమ్, మండల తహశీల్దార్ ఆదిబాబు, గృహ నిర్మాణ శాఖ ఏఇ డేవిడ్ ప్రసన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సైన్యాన్ని సిద్ధంచేస్తున్న వైసీపీ

-నిన్న సచివాలయకన్వీనర్‌లు, నేడు గృహసారదులు నియామకం

-అంతా పార్టీపరంగా జరుగుతున్న తతంగం -ఇప్పటికే నియామకాలు పూర్తి

విశాలాంధ్ర-జామి: జగన్ సర్కార్ ఎన్నికల వ్యూహాన్ని ముందస్తుగా అమలుచేస్తోంది. ఎన్నికలకు పార్టీ క్యాడర్ కాకుండా ప్రవేటు సైన్యాన్ని నియమిస్తోంది. తన ప్రవేటు సైన్యానికి అనధికారికంగానే అధికారిక విధులను అప్పగిస్తోంది. నియమకాలు పార్టీ పరంగా జరుగుతున్నా ప్రభుత్వ కార్యక్రమాలలో వారికే ప్రాదాన్యత ఉండేలా ప్రణాళికలు అమలుచేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా జగన్ ప్రవేటు సైన్యం ఏర్పాటు ఒక కొలిక్కి వచ్చింది.

నిన్న సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లు

ఎంతో అట్టహాసంగా అమలు చేసిన సచివాలయ వ్యవస్థలోని ఉద్యోగులపై ఆశలు పెట్టుకున్న జగన్ సర్కార్ మరోసారి ఆలోచన పడినట్లుగా తెలుస్తోంది. దీంతో ప్రతీ సచివాలయానికి ముగ్గురు తమపార్టీ అభిమానులను , కార్యకర్తలను కన్వీనర్లుగా నియమించారు. సంక్షేమ పథకాల అమలు వారి కనుసన్నల్లోనే జరగాలని ఆదేశించారు. ఈనెల పించన్ల పంపిణీ సైతం కన్వీనర్‌ల చేతుల మీదుగా జరిగింది. దీంతో సచివాలయ కన్వీనర్లకు తగిన ప్రాదాన్యత ఇచ్చినట్లుగా తెలుస్తోంది. అలాగే ప్రతీ మండలానికి సచివాలయ కన్వీనర్లకు ఒక కోఆర్డినేటర్‌ను ఏర్పాటు చేసారు. సచివాలయాల కన్వీనర్లపై మండల కోఆర్డినేటర్ పర్యవేక్షణ చేస్తారు.

నేడు ప్రతీ 50 కుటుంబాలకు ఇద్దరు గృహసారదులు

ప్రస్తుతం ప్రతీ 50 కుటుంబాలకు ఒక వాలంటీర్ ఉన్న విషయం తెలిసిందే. అయితే తన కార్యకర్తలనే వలంటీర్లుగా వేసుకున్న విషయం కూడా బహిరంగ రహస్యం. కానీ వలంటీర్లు పనితీరుపైనా అనుమానం వచ్చిన సర్కార్ మరో నిర్ణయాన్ని తీసుకుంది. ప్రతీ వలంటీర్ పరిదిలో ఇద్దరు గృహ సారదులను నియమిస్తోంది. వీరికి కొంత చదవు ఉండి, ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగం వస్తే చాలు అదే అర్హతగా నియమిస్తున్నారు. ఇప్పటికే గృహ సారదుల జాబితాలను జిల్లా పార్టీకి అందజేసారు. సచివాలయ కన్వీనర్లుకు వారి విదులు, చేయాల్సిన పనులపై జిల్లా స్థాయిలో పార్టీ నేతలు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. త్వరలోనే గృహసారదులకు శిక్షణ ఇస్తారని తెలుస్తోంది. ఏదిఏమైనపా ఎన్నికల నాటికి తన ప్రవేటు సైన్యాన్ని పకడ్బందీగా బలోపేతం చేసుకోవాలని చాపకింద నీరుగా అధికార పార్టీ ప్రయత్నాలు చేస్తోందని తెలుస్తోంది.

చెముడు-సంబర దారిలో జోరుగా కాల్వపనులు

విశాలాంధ్ర-మక్కువ: మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలం సంబర గ్రామంలో శ్రీశ్రీసంబర పోలమాంబ జాతర సందర్భంగా ఆర్ అండ్ బి రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి చెముడు నుంచి సంబర కాల్వ పనులు తీళ్ల పోలినాయుడు ఎంపీటీసీ ఆర్ అండ్ బి దగ్గరుండి పనులు చేపిస్తున్నారు సంబర జాతర వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు.

బస్సుషెల్టర్ లేక అనేక ఇబ్బందులు...



విశాలాంధ్ర-బెలగాం: అనేక సంవత్సరాలుగా బెలగాం ప్రాంత ప్రయాణీకులకు ఎంతో సౌకర్యవంతంగా ఉన్న చర్చి వీధి సమీపంలోని బస్‌షెల్టర్ ను ఇటీవల జిల్లా అధికార యంత్రాంగం కూల్చివేశారని, దీంతో ప్రయాణికులు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారని పార్వతీపురం పట్టణ పౌర సంక్షేమ సంఘం, సిపిఎం పార్వతీపురం పట్టణ కమిటీ నాయకులు గొర్లి వెంకటరమణ, పాకల సన్యాసరావు, ముట్నూరు వెంకటరమణ, హను మంతు రాము అన్నారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్సులకై గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని, ఈ పరిస్థితుల్లో తొలగించిన బస్సుషెల్టర్ స్థానంలో ప్రత్యామ్నాయ బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కూల్చివేసిన బస్సుషెల్టర్ కు ప్రత్యామ్నాయంగా చర్చి కూడలి వద్ద బస్సు షెల్టర్ ను నిర్మించాలని కోరారు. లేనియెడల బస్సు షెల్టర్ నిర్మాణనికై ప్రజలు ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమం చేస్తామన్నారు.

కార్పొరేషన్ల పదవీకాలం పెంచడం పై హర్షం

విశాలాంధ్ర-పార్వతీపురం: రాష్ట్రంలోని 53కార్పొరేషన్ల పదవీకాలం మరో రెండేళ్లపాటు పెంచడంపట్ల రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యురాలు, మాజీఎమ్మెల్యే సవరపు జయమని హర్షంవ్యక్తంచేశారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ సీఎం జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నవ రత్నాలు, అభివృద్ధి పనుల వల్ల గ్రామాలు సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తున్నాయని చెప్పారు. కాపు కార్పొరేషన్ ఛైర్మన్ మామిడి శ్రీకాంత్, దాసరి కార్పొరేషన్ రమాదేవిల పదవీ కాలం పెంపుపట్ల ఆమె హర్షం వ్యక్తంచేశారు.

ప్రజలు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ప్రజలు ఆరోగ్య సూత్రాలు పాటించాలని బందలుప్పి పి.హెచ్.సి. వైద్యాధికారి పి.శ్రీకాంత్ అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వెంకటరెడ్డి గ్రామంలో కుటుంబ ఫిజీషియన్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 ఏళ్లు పైబడిన వారికి కంటిచూపు పరీక్షలు చేసి వారికి మందులు ఇచ్చారు. గర్భిణీలు, బాలింతలకు వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చింత వెంకట నాయుడు, వైద్య సిబ్బంది, జగదీష్, రామలక్ష్మి, 104 సిబ్బంది ఆనందరావు, సంతోష్, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

మన్యం జిల్లాలో కానిస్టేబుల్ ఎంపిక పరీక్షకు 4568 మంది హాజరు

పరీక్షా కేంద్రాలను తనిఖీలుచేసిన ఎస్పీ, అదనపు ఎస్పీ, రీజనల్ కో ఆర్డినేటర్లు

విశాలాంధ్ర-పార్వతీపురం/సీతానగరం: పార్వతీపురం మన్యం జిల్లాలో ఆదివారంనాడు 19 పరీక్ష కేంద్రాల్లో పోలీస్ కానిస్టేబుల్ ఎంపికకు రాతపరీక్షలు జరిగాయి. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పటిష్ఠ పోలీస్ భద్రత మధ్య కట్టుదిట్టంగా ఈపరీక్షలు జరిగాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, అవాంతరాలులేకుండా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, అదనపు ఎస్పీ దిలీప్ కిరణ్‌లు గట్టిచర్యలు తీసుకున్నారు. జిల్లా కేంద్రంలోని 17కేంద్రాలలోను,సీతానగరం మండలంలోని రెండుకేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. 19 కేంద్రాల్లో 4822 మందికి గాను 254 మంది గైర్హాజరు కాగా 4568మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, అదనపు ఎస్పీ దిలీప్ కిరణ్, జిల్లాల్లోని నలుగురు డిఎస్పీలు ఏ.సుభాష్, బి నాగేశ్వరరావు, హర్షిత, జి వి కృష్ణారావు, ఎస్పీసీఐ శ్రీనివాసరావులు అన్ని పరీక్షాకేంద్రాలను తనిఖీలు నిర్వహించారు. ఈపరీక్ష కోసం ఏపీఎస్ ఆర్టీసీ బస్సులు నడిపారు. పార్వతీపురం జిల్లా కేంద్రంలో ఎస్వీ ప్రభుత్వడిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీసాయిరాం డిగ్రీ కళాశాల,వేదాంత జూనియర్ కళాశాల,భాస్కర్ డిగ్రీ, జూనియర్ కళాశాలలు, జనహిత, ఎస్ఎస్ఎస్, గాయత్రీ, వాసవీ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల, సురేష్ హైస్కూల్, నారాయణ, భాస్కర్, కెపిఎం, శ్రీచైతన్య, శ్రీకృష్ణా హైస్కూల్లు, సీతానగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మరిపివలస షిర్డి సాయి సాంకేతిక కళాశాలలో పరీక్షలు జరిగాయి. సీతానగరం మండలంలోని రెండు కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు బొబ్బిలి రేణుక, శ్రీధర్ లు చెప్పారు. రెండు పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీలు సందర్శించారు. వారితో పాటు జేఎన్టియు ప్రొఫెసర్ ఏ ఎస్ ఎన్ శాస్త్రి కూడా సందర్శన చేశారు. ఈ రెండు పరీక్షాకేంద్రాల వద్ద డి.ఎస్పి బి.నాగేశ్వరరావు, సిఐలు సీహెచ్. శ్రీనివాస రావు,మురళి, ఎస్ ఐ ప్రయోగమూర్తి తదితరులు దగ్గరుండి బందోబస్తు నిర్వహించారు. ఇదిలాఉండగా పార్వతీపురం రీజనల్ సెంటర్ పరిదిలో పార్వతీపురం, సీతానగరం, బొబ్బిలిలో32కేంద్రాలలో జరిగినపరీక్షలకు 9050మంది అభ్యర్థులకు గాను 455మంది ఆబ్సెంటుకాగా 8595మంది పరీక్షలు రాసారని రీజనల్ కో-ఆర్డినేటర్,పార్వతీపురం శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టరు చింతల చలపతిరావు తెలిపారు.

నాణ్యత, అధిక దిగుబడి నిచ్చే నూతన వంగడాలు ప్రవేశ పెట్టాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పసుపు, ఫైనాఫిల్ పంటలలో మార్కెట్ డిమాండు గల అధిక నాణ్యత, దిగుబడిల నిచ్చే రకాల సాగును ప్రోత్సహించాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ, డిఆర్‌డిఎ అధికారులతో సమావేశం నిర్వహించారు. గిరిజనులు పండించే పంటలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించుటకు ప్రభుత్వం నుండి కావలసిన సహకారం కొరకు ప్రణాళికను తయారు చేయాలని గత సమావేశంలో ఇచ్చిన ఆదేశాల మేరకు అధికారులు అందజేసిన నివేదికను పరిశీలించారు. రైతుల పంటలకు అధిక ధరలు పొందుటకు మార్కెట్ లో డిమాండు గల రకాలను సాగు చేయించాలన్నారు. నివేదికలో జీడి ఉపఉత్పత్తులు తయారీ, జీడి ప్రాసెసింగు యూనిట్లు అద్దె ప్రాతిపదికన ఏర్పాటు, జిల్లాలో గల అన్నిరకాల గొడౌన్ల సమగ్ర సమాచారం తదితర అంశాలను పొందుపరచి నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. కార్యక్రమంలో సీతంపేట ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి బి. నవ్య, డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, జిల్లా ఉద్యాన అధికారి కె.వి.ఎస్.ఎన్. రెడ్డి, సహాయ ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

ఏగోటివలసలో గడప గడపకు కార్యక్రమం



విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని లక్ష్మీపురం సచివాలయంలోని ఏగోటివలస పంచాయతీలోఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో "గడప గడపకు మన ప్రభుత్వ" కార్యక్రమంను ఆదివారంనాడు నిర్వహించారు.ఎమ్మెల్యే జోగారావుకు సర్పంచ్ రాధాకృష్ణ, ఉప సర్పంచ్ కోట కృష్ణమూర్తి, సచివాలయం కన్వీనర్లు, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి ప్రజలనుకలుసుకుని వారి యోగక్షేమాలను తెలుసుకొని,వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు గూర్చి ఆరాతీశారు.రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి, దీవించి మరలా ముఖ్యమంత్రి చేయాలని, తమకు కూడా ఆశీస్సులను అందజేయాలని విజ్ఞప్తిచేశారు. ఇంతవరకు నియోజకవర్గంలో 172రోజుల్లో 52 సచివాలయంలలో గడప గడపకు కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందని ఎమ్మెల్యే జోగారావు చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు ఎంపీపీ బలగ రవణమ్మ శ్రీరాములు నాయుడు, జడ్పీటీసీ మామిడి బాబ్జి, మండల వైసీపీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, వైస్ ఎంపిపి సూర్యనారాయణ, ఎంపిడిఓ కృష్ణమహేష్ రెడ్డి, వార్డు సభ్యులు, మండల అధికారులు, మండలనాయకులు పోల ఈశ్వరనారాయణ, అంబటి కృష్ణంనాయుడు, తెంటు వెంకటఅప్పల నాయుడు, దాసరి నాగరత్నం, వివిధ గ్రామాల సర్పంచులు, కన్వీనర్ యు. సురేష్, సెక్రటరీ వెంకటనాయుడు, విఆర్ఓ శ్రీను,సర్పంచ్లు, ఎంపీటీసీలు,నాయకులు, కన్వీనర్లు, సచివాలయఉద్యోగులు, వాలంటీర్లు,గృహసారథులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-పాలకొండ: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కి పాలకొండ లోగల 13వ వార్డు ఏకగ్రీవ మున్సిపల్ కౌన్సిలర్ శిష్టకరణ ఓబీసీ సాధన సమితి కన్వీనర్ బానూరు కాంతారావు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బీసీలు అంటే ఎనలేని మక్కువని, అందులో భాగంగానే మళ్ళీ రాష్ట్రంలో శిష్టకరణ వెల్ఫేర్ అసోసియేషన్ మళ్ళీ పొడిగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కంటిమహంతి అనుషా శశిధర్ పట్నాయక్‌ను ఏపీ శిష్టకరణ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ చైర్‌పర్సన్‌గా మళ్ళీ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న శిష్టకరణాలంతా సీఎంకు రుణపడి ఉంటామని తెలిపారు. అతిత్వరలోనే శిష్టకరణాలను జాతీయస్థాయిలో ఓబీసీగా గుర్తించడం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు : కొత్తకోట చంద్రశేఖర్

విశాలాంధ్ర-భామిని: అర్హులైన ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు.అర్హులైన ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందజేసే కార్యక్రమం చేపడుతున్నట్లు జగనన్న సచివాలయం కో ఆర్డినేటర్ కొత్తకోట చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలో 16 సచి వాలయల పరిధిలో గల 241 మంది గ్రామ వాలంటీర్ లతో పాటు 482 మంది గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లు 48, గ్రామ కమిటీలతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా ప్రతీ ఇంటికి వెళ్ళి వాళ్ళ యోగ క్షేమలను అడిగి తెలుసుకుని అర్హులైన వారికి పథకాలను అందజేసే కార్యక్రమం గ్రామ వాలంటీర్,సచివాలయం కన్వీనర్,గృహ సారథులు పర్యవేక్షణలో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు సిద్ధంచేస్తున్న కలెక్టరేటు ముఖదారి

విశాలాంధ్ర-పార్వతీపురం: మన్యం జిల్లా ఏర్పడి 9 నెలలు గడిచిన సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నాటికి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రవేశదారి, కలెక్టరేట్ బోర్డులు ఏర్పాటు చేయడంలో ఇంజినీరింగ్ సిబ్బంది అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నారు. ఇప్పటికే కలక్టరేట్ చుట్టూ ప్రహరీ నిర్మాణం, మూడు వైపుల గేట్ లను ఏర్పాటు చేశారు.ఈనెల 26నాటికి సర్వం సిద్ధంచేసి అప్పజెప్పాలన్న కలెక్టర్ ఆదేశాలమేరకు ఇంజినీరింగ్ సిబ్బంది దగ్గరుండి పనులు చేయిస్తున్నారు. ఇదిలా ఉండగా నూతన కలక్టరేట్ ముఖద్వారం వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, దీనివల్ల తీసివేసిన బస్ స్టాప్ కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పార్వతీపురం, బెలగం, గ్రామీణ ప్రాంతాల ప్రయాణికులు,ప్రజలు, పౌర సంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ బస్‌స్టాప్ ఉద్యోగులకు,ప్రయాణికులకు ఏంతో అవసరమని, ఎండలో ఉండే ప్రయాణికుల కోసం తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని వారంతా విజ్ఞప్తి చేస్తున్నారు.

జర్నలిస్టులకు వృత్తి పన్ను అన్యాయం : బీజేపీ

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: జర్నలిస్టుకు వృత్తి పన్ను రాష్ట్ర ప్రభుత్వం విధించడం అన్యాయమని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పారిశర్ల అప్పారావు మండిపడ్డారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి జీతభత్యాలు లేని జర్నలిస్టులు పనిచేస్తున్నారని అన్నారు వారికి ప్రభుత్వం వృత్తి పన్ను విధించడం హాస్యస్పదంగా ఉందని తెలిపారు. ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు గాఢనిద్రలో ఉన్నారని వాపోయారు. ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా జర్నలిస్టులను కాపాడవలసింది పోయి వృత్తి పన్నువిధించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జర్నలిస్టులకు ఎటువంటి గౌరవ వేతనం లేకపోయినా వార్తలే పరమావధిగా పనిచేస్తున్నారని అన్నారు అటువంటిది జర్నలిస్ట్ కు విధించిన వృత్తి పన్ను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పేదవాని సొంత ఇంటికల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన



విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: పేదవాని సొంత ఇంటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎ.పి.టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంచి నీటి సమస్య, పారిశుధ్య సమస్యలపై వార్డ్ ప్రజలు తెలియజేయగా తక్షణమే వాటి పై స్పందించి మున్సిపల్ కమిషనర్ గారి తో మాట్లాడి తగు సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు నిర్మిస్తున్న పట్టణ గృహ నిర్మాణంలో భాగముగా నిరుపేదలకు ఇచ్చే ఇళ్ళ స్థలాలలో ఇళ్ళు నిర్మాణం టిడ్కో హౌసింగ్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతీ పేదవాడు కల అయిన సొంత ఇంటిని సాధ్యం చేసేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని వివరించారు.

ఎస్పీ, అదనపు ఎస్పీలకు కృతజ్ఞతలు చెప్పిన రీజనల్ కోఆర్డినేటర్



విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు జరిగిన పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు గతవారం రోజులు గా నిరంతరం కసరత్తులు చేస్తూ సహకరించిన జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడుకి, అదనపు ఎస్పీ దిలీప్ కిరణ్ లకు శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, పరీక్షల రీజనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ చింతల చలపతిరావు కృతజ్ఞతలు తెలిపారు.ఆదివారం సాయంత్రం మర్యాదపూర్వకంగా వారిని కలిసి బొకెలు ఇచ్చి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. మన్యం జిల్లాలో మొదటిసారి 19కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు మధ్య పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన పోలీస్ సిబ్బంది అందరికీ ఎస్పీ సమక్షంలో ధన్యవాదాలు తెలిపారు. బొబ్బిలిపట్టణంలో 13కేంద్రాల్లో జరిగిన పరీక్షలు కూడా సజావుగా జరిగేందుకు సహకరించిన విజయనగరం ఎస్పీ దీపిక పాటిల్, బొబ్బిలి డి.ఎస్పీ మోహనరావు లకు కూడా ధన్యవాదాలు తెలిపారు. ఆయనతోపాటు ఎన్ సి సి ఆఫీసర్ గుప్తా పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్య సిరులు

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

- ప్రతీఒక్కరూ వినియోగించాలని వక్తల పిలుపు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: చిరుధాన్యాలు ఎంతో ఆరోగ్యదాయకమని, వీటిని ప్రతీఒక్కరూ వినియోగించాలని శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామితో పాటు పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీల ఆధ్వర్యంలో రెండు రోజుల రాష్ట్రస్థాయి మిల్లెట్ మహోత్సవం, స్థానిక ఆనందగజపతి ఆడిటోరియంలో ఆదివారం ప్రారంభమయ్యింది. చిరుధాన్యాలతో చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలు, వంటల ప్రదర్శన, విక్రయాలను 25 స్టాల్స్ ద్వారా ప్రారంభించారు. చిరుధాన్యాలతో ఆహార పదార్థాలను తయారు చేసే పద్దతులను వివరించే పుస్తకాలను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మాట్లాడుతూ, చిరుధాన్యాలను సిరిధాన్యాలుగా పేర్కొన్నారు. గతంతో పోలిస్తే మన ఆహార అలవాట్లలో మార్పు రావడంవల్ల, చిరుధాన్యాల వాడకం క్రమంగా తగ్గిపోయిందన్నారు. ప్రజల ఆర్థిక స్థితిగతలు కూడా మెరుగుపడ్డంతో, చిరుధాన్యాలకు బదులుగా బియ్యాన్ని ఆహారంగా తీసుకోవడం అలవాటయ్యిందన్నారు. దీనివల్ల మధుమేహం, రక్తపోటు లాంటి జీవనశైలి వ్యాధులు పెరిగిపోయాయని చెప్పారు. గతంలో మాదిరిగా చిరుధాన్యాలను అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచే చిరుధాన్యాల ఆహారాన్ని అలవాటు చేయాలని సూచించారు. వ్యవసాయానికి, రైతుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని, చిరుధాన్యాల సాగును, వినియోగాన్ని పెంచడానికి ఇదే తగిన సమయమని అన్నారు. చిరుధాన్యాల వినియోగాన్ని పెంచేందుకు కృషి చేస్తున్న జిల్లా యంత్రాంగాన్ని కోలగట్ల అభినందించారు. జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం కోసం చిరుధాన్యాల వినియోగాన్ని పెంచాల్సి ఉందని స్పష్టం చేశారు. ఒకప్పుడు బియ్యం కొరత ఎక్కువగా ఉండేదని, అప్పట్లో చిరుధాన్యాలను ఆహారంగా తీసుకొని, ప్రజలు ధృడంగా ఉండేవారని అన్నారు. ఇటీవల కాలంలో కోవిడ్ తరువాత ప్రజల దృక్పథంలో మార్పు వచ్చిందని, చిరుధాన్యాల వినియోగం కూడా పెరిగిందని చెప్పారు. జిల్లాలో చిరుధాన్యాల సాగును, మార్కెటింగ్ ప్రోత్సహించడానికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్య సమితికి చేసిన విజ్ఞప్తి మేరకు, 72 దేశాల అంగీకారంతో ఈ ఏడాదిని చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం జరిగిందని చెప్పారు. దేశంలో చిరుధాన్యాల వినియోగాన్ని పెంచేందుకు ప్రధాని ఎంతగానో కృషి చేస్తున్నారని, ఇటీవలే చిరుధాన్యాల ఆహార పదార్థాలతో పార్లమెంటులో విందు భోజనాన్ని కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. జిల్లాలో చిరుధాన్యాలు ఎక్కువగా పండుతున్నాయని, ప్రతీఒక్కరూ వీటిని వినియోగించడంపై దృష్టి సారించాలని కోరారు. ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ, మన పెద్దల ఆరోగ్యానికి చిరుధాన్యాలే కారణమని పేర్కొన్నారు. క్రమంగా వీటి వినియోగం తగ్గిపోవడం వల్ల, నేటి తరం శారీకంగా బలహీనపడిందని అన్నారు. చిరుధాన్యాల ప్రాచుర్యాన్ని, వినియోగాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ప్రజల ఆలోచనల్లో మార్పు రావాలని స్పష్టం చేశారు. అదేవిధంగా సేంద్రీయ ఉత్పత్తులకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎపిఎఫ్‌పిఓ సిఇఓ శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ, చిరుధాన్యాల వినియోగాన్ని పెంచేందుకు, ప్రచార కార్యక్రమాన్ని ఒక ప్రజా ఉద్యమంలా నిర్వహించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించాయని తెలిపారు. చిరుధాన్యాలను వినియోగిస్తే, వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారుతారని చెప్పారు. చిరుధాన్యాలకు ప్రభుత్వం మద్దతు ధరను పెంచిందని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే, ప్రభుత్వం సబ్సిడీని కూడా ఇస్తోందని వెల్లడించారు. ఫ్లిప్‌కార్ట్ కార్పొరేట్ రిలేషన్స్ ఆఫీసర్ గిరిధర్ మాట్లాడుతూ, ఫ్లిప్‌కార్ట్ గ్రోసరీస్ ద్వారా, చిరుధాన్యాల ఉత్పత్తులను దేశవ్యాప్తంగా మార్కెటింగ్ చేయనున్నామని వెల్లడించారు. దీనికోసం త్వరలో రాష్ట్రప్రభుత్వంతో ఎంఓయు కూడా జరగబోతోందని చెప్పారు. దేశంలో సుమారు 40 కోట్ల మంది ఫ్లిప్‌కార్ట్‌లో రిజిష్టర్ అయి ఉన్నారని, కాబట్టి చిరుధాన్యాల ఉత్పత్తులకు మార్కెటింగ్‌కు అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిసిఎంఎస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సిహెచ్ వెంకటలక్ష్మి, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం స్థాపకులు కుమారస్వామి, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి, మెప్మా పడి సుధాకరరావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి త్రినాధస్వామి, ఉద్యాన శాఖాధికారి జమదగ్ని, ఎడి జగన్నాధరావు, సీనియర్ సైంటిస్ట్ అనురాధ, ఎపిసిఎన్‌డి జిల్లా మేనేజర్ ఎం.ఆనందరావు, ఆకాంక్ష తదితరులతోపాటు డిఆర్‌డిఏ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ఆశ్రయ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం



విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్: జయం తికి తప్ప వర్ధంతికి నోచుకోనిని స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ 126 వ జయంతిని ఆదివారం అలకానంద కాలనీ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రయ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి మజ్జి కృష్ణారావు, నాలుగెస్సలు రాజు, ఎయిడ్స్ నియంత్రణ ప్రబంధకులు బాలాజీ అతిథులుగా పాల్గొనగా, ప్రభుత్వ రక్తనిధి కేంద్రం వైద్యులు డాక్టర్ శిరీష వారి సిబ్బంది రక్తాన్ని సేకరించారు. నిరంతర రక్తదాత బొడ్డేపల్లి రామకృష్ణారావు తన పుట్టినరోజును పురస్కరించు కొని 173 వ సారి రక్తదానం చేయడంపై అతిథులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎయిర్ వెటరన్ సాగి నారాయణ రాజు, ఆబోతుల రమణ, రాజేంద్రప్రసాద్, లెంక తిరుపతి రావు, బాలరాజురావు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్‌ల పదవీకాలం పొడిగింపుపై హర్షం

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : బిసి కార్పొరేషన్ ల పదవీకాలం పొడిగింపు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడంతో బీసీ వర్గాలలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపద్యంలో విజయ నగరం నియోజకవర్గంలో ఆయా బిసి కార్పొరేషన్‌ల డైరెక్టర్లు ఆదివారం శాసన సభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛమిచ్చి, శాలువా కప్పి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ సంక్షేమం లో 50% బీసీలకు అమలు చేయడం గొప్ప విషయమని అన్నారు. ఆయా బిసి కార్పొరేషన్ ల ద్వారా బీసీ వర్గాలకు మరింత మెరుగైన సేవలు అందించా లన్నారు. ఈ సందర్భంగా ఆయా బీసీ కార్పొరేషన్ ల డైరెక్టర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తమ ధన్యవాదాలు తెలియజేశారు. తమను అన్ని విధాలా ప్రోత్సహించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల కూడా తమ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో 54 కార్పొరేషన్లు ఏర్పాటు ద్వారా, బీసీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్లను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో రాష్ట్ర నాగవంశపు కార్పొరేషన్ డైరెక్టర్ ఆవనాపు లక్ష్మణరావు, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ రౌతు భాస్కరరెడ్డి, రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి బోగి కుసుమ కుమారి, రాష్ట్ర చాత్తద శ్రీవైష్ణవ కార్పొరేషన్ డైరెక్టర్ దాస్యం వామనాచారి, శ్రీరామమూర్తి, నాగవంశ సంఘ ప్రతినిధులు కాళ్ళ సూరిబాబు, కాళ్ళ సత్యనారాయణ, బేరి సత్యనారాయణ, అవనాపు రాజు, కాళ్ళ సునీల్, మొకర సతీష్, కాళ్ళ ఆనంద్, కాళ్ళ సుధాకర్ ఉన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన కారుణ్య సంస్థ

విశాలాంధ్ర - బొబ్బిలి : అవసరతలో ఉన్న సాటి మనిషికి సేవచేయటమే జీవితంలో ఉన్నత మైనదని అది దేవునికి సేవ చేసినట్లేనని మహారాణి పేటలో గల పరిశుద్ధ ఆంద్రియ లూథరన్ చర్చ్ ఫాదర్ రెవరెండ్ కె.శ్యాం కుమార్ అన్నారు. ఆదివారం చర్చ్ ఆవరణంలో కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు, చీఫ్ ఆర్గనైజర్ డేవిడ్ జె.విక్టర్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చ్ పరిస రాలలో ఉన్న 40 మంది పేదలను గుర్తించి ఫాథర్ శ్యాం కుమార్ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణిచేశారు. ఫాథర్ శ్యాం కుమార్ మాట్లాడుతూ కారుణ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయం అని అన్నారు. చర్చ్ డెలిగెట్, కారుణ్య సంస్థ చైర్మన్ జెసి.రాజు మాట్లాడుతూ ప్రజా సేవలో కారుణ్య సంస్థ ముందుంటున్నదని ముందు ముందు మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.కార్యక్రమంలో కారుణ్య చీఫ్ ఆర్గనైజర్ డేవిడ్ జె విక్టర్. మహిళా ప్రతినిధులు పి.వి.ఏ మెర్సీ బాయ్, కె స్నేహ రత్న,చర్చ్ సభ్యులు పాల్గొన్నారు.

కర్రోతు బంగార్రాజు వితరణ

విశాలాంధ్ర - భోగాపురం : అప్పయ్య స్వామి పీఠానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పూసపాటి రేగ మండలం చౌడువాడ గ్రామ పంచాయతీ పరిధిలో గల రోలుచప్పిడి గ్రామంలో అయ్యప్ప స్వామి పీఠం నిర్మాణానికై 30 వేలు ఆర్థిక సహాయాన్ని ఆదివారం రోలుచప్పిడి గ్రామ మాజీ సర్పంచ్ పసుపులేటి శ్రీనివాసరావు, కొయ్య లక్ష్మణరావు ఇతర పెద్దల సమక్షంలో అందజేశారు.

మృతుడి ఆచూకీ తెలియదు

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్ : పట్టణంలో మహిళా ప్రాంగణముకు దగ్గరలో సుమారు 40 సంవత్సరాల వయస్సు కలిగిన పురుషుడు రైలు ప్రమాదంలో ఆదివారం మృతి చెందాడు.మృతుడి ఆచూకీ ఇంకా తెలియలేదు. మృతుని ఎడమ చేతిపై రాజ్ ని పచ్చబొట్టు తోపాటు కుడిచేతి మోచేతి మీద శివుని త్రిశూలం సింబల్ తో కూడిన పచ్చబొట్టు కలదు. మృతుడు శరీరంపై నీలం రంగు ట్రాక్‌ను, సర్ఫ్ రంగు తో కూడినటువంటి రౌండ్ నెక్ టీ షర్ట్ ఉన్నాయి. మృతుడు ఆచూకీ తెలిసినవారు ఈ ఫోన్ నెంబర్లకు 9666555214, 9490617089 సంప్రదించాలని రైల్వే పోలీసులు విజ్ఞప్తి చేశారు.

25న జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఈ నెల 25వ తేదిన నిర్వహి స్తున్నట్లు ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహణ ఏర్పాట్లపై ఆర్.డి.ఓ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ 25వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఆర్.సి.ఎం (జిల్లా కార్యాలయాల సమూహం) కాంప్లెక్స్ లో కార్యక్రమం జరగనుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆమె తెలిపారు. ఓటర్ల దినోత్సవంను వేడుకగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. కళాశాల విద్యార్థుల బృందాలకు ఓటరు దినోత్సం భావనపై రంగోలి పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.రాజు, తహశీల్దార్ శివన్నారాయన, ఇతర సహాయ ఓటరు నమోదు అధికారులు, వివిధ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ పరీక్ష చర్చ 2023 లో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచన మేరకు పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మండలంలో గల ఎం ఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయుల సలహాలు తీసుకుని వివిధ అంశాలలో 8, 9, 10 విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలను నిర్వహించి వారిలో చైతన్య పరిచయమన్నారు. పార్వతీపురం మండల అధ్యక్షులు రొంపిల్లి తిరుపతి రావు అలాగే జిల్లా ట్రెజరర్ అయినా రూమ్ పెల్లి ప్రభాకర్ పార్వతీపురం మన్యం జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పారిశర్ల అప్పారావు పాల్గొన్నారు విద్యార్థులుుుు పరీక్షలు రాయడం వలన మేధాశక్తి పెరుగుతుందని అన్నారు శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రయోజనం పొంది దేశ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. విద్యార్థుల్లో పరీక్షలు నిర్వహించడం వల్ల పోటీ తత్వం పెరుగుతుందని అన్నారు దేశ సమగ్రతకు ప్రతి ఒక్కరూ పటుపడాలన్నారు.

మద్యం సీసాలు తరలిస్తున్న ఇద్దరు అరెస్టు

విశాలాంధ్ర - బొబ్బిలి : ఈనెల 21న, రాత్రి 10 గంటల సమయంలో, అక్రమంగా మద్యం తరలిస్తున్నట్టు రాబడిన సమాచారం మేరకు, బొబ్బిలి పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్.ఓ. ఎం.నాగేశ్వరరావు ఆదేశాల మేరకు, ఎస్సై వి. జ్ఞాన ప్రసాద్ సిబ్బందితో ఐటిఐ కాలనీ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా, ఏపీ 35 డబ్ల్యు 9732 నెంబర్ గల ఆటో బొబ్బిలి నుంచి పారాది వెళుతూ, పోలీసు వారిని చూసి వెనక్కి తిప్పే ప్రయత్నం చేశారు. వెంటనే ఎస్సై సిబ్బందితో ఆటోను పట్టుకొని, తనిఖీ చేయగా ఏడు రకాల బ్రాండ్ల గల సుమారు 85వేల రెండు వందలు రూపాయలు విలువగల 552 మద్యం బాటిల్స్ ఉన్నవి. సదర్ ఆటో డ్రైవర్ మరియు లోపల ఉన్న వ్యక్తిని విచారించగా, వారు ఇరువురు బొబ్బిలి మండలం, మెట్టవలస గ్రామానికి చెందిన పువ్వల పైడిరాజు మరియు కెళ్ళ రాము అనువారు బొబ్బిళ్ళ వివిధ రకాల మద్యం షాపుల్లో వాటిని కొని అధిక లాభాల కోసం వారి గ్రామంలో అమ్ముటకు తరలిస్తుండగా పట్టుబడినారని విలేకరులకు తెలిపారు.

లోకేష్ పాదయాత్రకు డీజీపీ అడ్డంకులు పెట్టడం తగదు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ పాద యాత్రకు రాష్ట్ర డిజిపి అడ్డంకులు పెట్టడం సరైనది కాదని మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్ మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బొబ్బిలి చిరంజీవులు అన్నారు ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు లోకేష్ పాద యాత్రకు ఎంతమంది వస్తున్నారు వారి పేర్లు ఇవ్వండి అని అనడం తీవ్రంగా మండిపడ్డారు రాష్ట్రంలోని 26 జిల్లాల్లో మొత్తం లక్షలాదిమంది ప్రజలు పాల్గొంటారని వారి పేర్లందరి అందర్నీ పార్టీ తరపున ఇస్తామని వాటిని తీసుకునే దమ్ముందా అని ప్రశ్నించారు ఇప్పుడు లోకేష్ పాదయాత్రకు లేనిపోని అడ్డంకులు ప్రశ్నలు సృష్టిస్తున్నారని అయితే ఆనాడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ప్రతిపక్ష నేత ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసే సమయంలో ప్రభుత్వమే అనుమతులు ఇస్తూ రక్షణ కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు జి రవికుమార్, డి మోహన్ రావు, 21 వార్డు కౌన్సిలర్ బడే గౌడ్ నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు, మాజీ పట్టణ అధ్యక్షులు కోల వెంకట్రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గొంగాడ రామ్మూర్తి, గర్భాపు ఉదయభాను, అరకు పార్లమెంటరీ తెలుగు యువత ఉపాధ్యక్షులు జాగాన రవిశంకర్, వెంకంపేట టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు జాగాన ధనంజయరావ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్ భాస్కరరావు, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మరిసర్ల కార్తీక్, నరసపురం టిడిపి నాయకులు గొట్టాపు వెంకటరమణ, గంగాపురం టిడిపి నాయకులు తాన్న ప్రసాద్, 16 వార్డు టిడిపి నాయకులు బంకుపల్లి రవికుమార్, వాకాడ రాము తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనకు చరమగీతం పాడాలి

విశాలాంధ్ర - గజపతినగరం : రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పాడాలని గజపతినగరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం గజపతినగరం దిగువ వీధిలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు వివరించారు. రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయకత్వం రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మిత్తిరెడ్డి వెంకటరమణ, లంక చిన్ననాయుడు, లంక సత్యనారాయణ కర్రి ఆదినారాయణ నారాయణ రావు అప్పన్న తదితరులు పాల్గొన్నారు

వృత్తి భోదన.. ప్రవృత్తి సేవ

విశాలాంధ్ర - జామి : వృత్తి రీత్యా ఆయన జొన్నాడలోని లెండీ ఇంజినీరింగ్ కళాశాలలో భోదకునిగా పనిచేస్తున్నారు. కానీ ఆయనకు మొదటినుంచి సేవా కార్యక్రమాలంటే ఎంతో ఇష్టం దీంతో తానే అకాంక్ష పేరుతో సేవాకార్యక్రమాలను నిర్వహించేందుకు ఫౌండేషన్ ఏర్పాటు చేసారు. గతకొంత కాలంగా గాజువాక కేంద్రంగా తన సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆయనే రవితేజ సురకాశి. తన సేవాకార్యక్రమాల్లో తాను నేరుగా పాల్గొన లేకపోవడంతో తన వద్ద చదువుకుంటున్న ఇంజినీరింగ్ విద్యార్థుల ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహించేలా చేస్తున్నారు. అందులో భాగంగా శనివారం జామిలోని రెండు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లోను, అంగన్‌వాడీ కేంద్రాలలో చదువుకుంటున్న 120మంది చిన్నారులకు అవసరమైన విద్యా సామాగ్రిని అందజేసారు. వాటిలో ఫ్లాంక్, పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్‌తోపాటు మరికొన్ని సామాగ్రి ఉన్నాయి. వీటిని లెండీ కళాశాలలో చదువుతున్న స్థానికులైన విద్యార్థులు, వి.దీపక్, చందు, వినయ్ తదితరులు విద్యార్థులకు అకాంక్ష ఫౌండేషన్ తరుపున అందజేసారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న అకాంక్ష ఫౌండేషన్ నిర్వాహకులు రవితేజకు ఉపాధ్యాయులు, స్థానికులు అభినందనలు తెలియజేసారు.

ఘనంగా మిరకిల్ సి.ఇ.ఒ లోకం ప్రసాద్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - భోగాపురం : మిరకిల్ సంస్థల సి.ఇ.ఒ లోకం ప్రసాద్ జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిరకిల్ సంస్థ ప్రాంగణం లో ఎన్.వి.ఎన్ రక్తనిధి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్త దాన కార్యక్రమం ద్వారా మొత్తం 43 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. అలాగే సుందర పేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు, సిబ్బందికి దుప్పట్లను, పళ్ళు, రొట్టెలను పెంచి పెట్టారు. అలాగే బమ్మిడి పేట, కొంగ వాని పాలెం, పిట్టపేట గ్రామ ప్రజలుకు ఆడవారికి చీరలు, మగ వారికి పంచె, కండువ, దుప్పట్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా లోకం ప్రసాద్ మాట్లాడుతూ నా జన్మదిన పురస్కరించుకొని అభిమానులు పెద్ద ఎత్తున పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం చాలా ఆనందంగా ఉందని రానున్న రోజులలో అభిమానులతో పాటు నేను కూడా పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని అయన తెలియజేసారు.

26న జిల్లెల మూడి అమ్మ మందిరానికి భూమి పూజ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట పట్టణంలోని దత్త సాయి మందిరం వద్ద ఈ నెల 26వ తేదీన ఉదయం జిల్లెలమూడి అమ్మవారి మందిరం నిర్మాణమునకు గ్రామ పురోహితుడు, సాంస్కృతిక పండితులు విన్నకోట భాస్కర్ శర్మ చేతుల మీదుగా భూమి పూజ నిర్వహిస్తున్నట్లు శృంగవరపుకోట బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గార్లపాటి సత్యసాయి ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

చదువుతోనే విజ్ఞానం : మధుసూదనరావు

విశాలాంధ్ర - పార్వతిపురం రూరల్ : చదవడం వల్ల విజ్ఞానం పెరుగుతుందని గరుగుబిల్లి శాఖ గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదన రావు అన్నారు. ఆదివారం గ్రంథా లయంలో చదవడం మాకిష్టం కార్య క్రమాన్ని నిర్వహించి పలువురు విద్యార్థులతో పుస్తకాలను చదివించారు. విద్యార్థులకు క్విజ్ ఆటల పోటీలను నిర్వహించారు వావిలాల గోపాలకృష్ణ జీవిత చరిత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా నిర్వా హకులు మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించడానికి నిత్యం పుస్తకాలు తో చదువుతూ ఉండాల న్నారు. కథలు, రచనలు, దేశభక్తి నాయకుల చరిత్రలు, శాస్త్ర సాంకేతిక రంగా లకు సంబంధించిన పుస్తక ములు చదవడం వల్ల విజ్ఞానం కలుగుతుందన్నారు. విద్యార్థులు నిరుద్యోగ యువత నిత్యం పుస్తకాలు చదివినట్లయితే ఉన్నత శిఖరాలను అధి రోహిం చడానికి ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు. గ్రంథాలయంలో వీట న్నింటిని సంబంధించి పుస్తకాలు అందు బాటులో ఉన్నాయని వాటిని సద్విని యోగం చేసుకో వాలన్నారు. ఈ విధంగా సద్వినియోగం చేసుకోవడం వలన ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూడా పొందవచ్చని దీంతో ఆర్థికంగా సామా జికంగా ఎంతగానో అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని తెలిపారు.

ఏఐఎం అవగాహనా సదస్సు

విశాలాంధ్ర - చీపురుపల్లి : మండలం, పెదనడిపల్లి గ్రామం దళితవాడ లో ఈ రోజు ఉదయం 10.00 గంటలకు ఎఐఎం అవగాహనా సదస్సు విజయనగరం జిల్లా ఎఐఎం ఇన్‌ఛార్జి అడ్డురి సీత బాబు, జిల్లా ఎఐఎం కన్వీనర్ కెల్ల భీమారావు అధ్యక్షతన సదస్సు జరిగింది. సీతబాబు మాట్లాడుతూ దళితవాడ పంచాయతీతోనే, దళిత ప్రజలు అభివృద్ధి చెందుతారన్నారు. డా॥ బాబాసాహెబ్ అంబెద్కర్ అందరు వారు కొందరు వారు కాదు అన్నారు. దళిత ప్రజలు ఐక్యత గా ఉండి మన హక్కులను కాపాడుకోవాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఎఐఎం కన్వీనర్ కెల్ల భీమారావు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశీయాల తో ఎఐఎం ను మాన్యశ్రీ వీవీ సునీల్ కుమార్ డీజీపీ సీఐడి ఫ్ గారు స్థాపించారు అన్నారు. దళిత వాడ పంచాయతీ సాధన దిశగా కృషి చేస్తుంది అన్నారు. కుల, మత, పార్టీలకు వ్యతిరేకం కాదు అన్నారు. ఎఐఎం ఆశయాలను చీపురుపల్లి మండలం లో ప్రతి దళిత వాడలకు స్వచ్ఛందంగా తీసుకు వెళ్లాలని ఎఐఎం కార్యకర్తలు ను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పెదనడిపల్లి సర్పంచ్ పోలీరాజ్ గారు, ఎంపీటీసీ ఆదినారాయణ గారు, గుర్ల మండలం కన్వీనర్ తలే నారాయణ అప్పుడు గారు, మెరకముడిదాం మండలం కన్వీనర్ సిర్లి రాము గారు, గుర్ల మండలం సైనిక్ కన్వీనర్ పొట్నూరు రామన్న, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

ఇంటింటి కుళాయిలకు శంకుస్థాపన

విశాలాంధ్ర - వంగర : కొట్టిశ లో 18 లక్షలతో లక్ష్మింపేట, మద్దివలసలలో 18 లక్షల వంతున రూపాయల తో ఇంటింటికీ త్రాగునీటి కులాయి పనులు ఎంపిపీ సురేష్ ముఖరీ ప్రారంబించారు. ఆదివారం నాడు ఆయన జేసీబీ మిషన్ తోకొబ్బరి కాయ కొట్టిపనులను ప్రారంభించారు. పనులు ప్రారబించిన ఆయన మాట్లాడుతూ కొట్టిశ గ్రామాన్నిఅన్నివిధాలా అభివృద్ధిపథంలో నడిపించడానికి కృషి చేసామని, ఇప్పటికే మన గ్రామం ఉత్తమ పంచాయతీ గా పేరు తెచ్చుకున్నట్లు ఆయన తెలియ జేశారు. గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనలో రోడ్లు, డ్రైనేజీలు, వీధి లైట్లు, త్రాగునీరు, సాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించామని ఆయన అన్నారు. అలాగేలక్ష్మిపేట, మద్దివలస గ్రామాల్లో కూడా 18 లక్షల రూపాయలతో ఇంటింటికి కొలయి పనులు ప్రారంబించి ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో కూడా అన్ని మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని సురేష్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ వాటర్ సప్లై అస్సిటెంట్ ఇంజినీర్ సూర్యనారాయణ, కొట్టిశ మాజీ ఎంపీటీసీ కె.వెంకయ్య, లక్ష్మిపేట మాజీ సర్పంచ్, సిహెచ్ గంగులు, కొట్టిశ వైస్ ప్రెసిడెంట్ జి.అన్న పూర్ణమ్మ, గ్రామ పెద్దలు ఉత్తరవేల్లి అప్పలనాయుడు, చిన్నం నాయుడు, బెవర భాస్కరరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సినిమా ఉన్నంత కాలం

"అక్కినేని" కు మరణం లేదు : కంటుభుక్త దుర్గాప్రసాద్

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు తొమ్మిదో వర్ధంతి సందర్భంగా స్థానిక కోట జంక్షన్ వద్ద ఆదివారం ఉదయం కీర్తిశేషులు అక్కినేని నాగేశ్వరరావు చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అక్కినేని ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంటుభుక్త దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాష ఉన్నంత కాలం,తెలుగు సినిమా బతికిన్నుంతకాలం అక్కినేని అమరజీవని, ఆయన మనతోనే ఉంటారని, నాగేశ్వరావు చేయని పాత్రలేదు, అందుకోని అవార్డులు లేవు, నటనకు భాష్యం చెప్పిన మహానటుడు, దాదా ఫాల్కే అవార్డ్ గ్రహీత నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వర రావు అని కొనియాడారు. కార్యక్రమంలో అక్కినేని అబిమానులు ధారవెంకట్, అంకం కిరణ్, అంజి, రాధక్రిష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణకు బంగారు పతకం

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణం శ్వేతా చలపతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో డ్రాయింగ్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కావూరి రామకృష్ణ కు ఆది వారం అమలాపురంలో అంతర్జాతీయ స్థాయిలో చిత్రలేఖన ప్రదర్శనలో నిర్వాహకులు చిత్రలేఖనంలో రవి వర్మ బిరుదు తో పాటు బంగారు పతకాన్ని అన్నింటి ఘనంగా సన్మానించారు. తైలవర్ణ చిత్రాన్ని ప్రదర్శన ఈనెల 22 న వీర బొబ్బిలి చిత్రం... బొబ్బిలి చరిత్రకు నిదర్శనం గా నిలిచిన బొబ్బిలి కోట, గెస్ట్ హౌస్, యుద్దస్తంభం, రాజుల ఇలవేల్పు అయిన వేణుగోపాలస్వామి ఆలయం, గుర్రం పై బొబ్బిలి రాజుల వీరుని చిత్రాన్ని ఇందులో పొందుపరిచారు. చారిత్రాత్మక చిత్రానికి గాను రవివర్మ అవార్డు తోపాటుగా బంగారు పతకం సాధించడంతో శ్వేతాచలపతి సంస్థానం ఇంగ్లీష్ మీడియం స్కూల్ సిబ్బంది మరియు పట్టణ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

మాఘమాసం సందర్భంగా దారగంగమ్మ తల్లిని దర్శించుకున్న వైస్ ఎంపీపీ సుధారాజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : మాఘ మాసం సందర్భంగా ఎస్.కోట దారగంగమ్మ అమ్మవారిని వైస్ ఎంపిపి సుధారాజుతో పాటుగా ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సంతోషికుమారి, నాయకులు వాకాడ రమణ, ఆచారి మాస్టారు ఆదివారం దర్శించుకున్నారు. అమ్మవారికి పసుపు కుంకుమలతో పాటుగా చీరలు రవికెలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

పాదయాత్ర అడ్డుకోవడం సిగ్గుచేటు

విశాలాంధ్ర - చీపురుపల్లి : రాష్ట్ర ప్రజలకు రాజ్యాంగం ద్వారా వచ్చిన ప్రాథమిక హక్కులను చీకటి జీవోలు ద్వారా హరిస్తున్నారు అని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. ఆదివారం చీపురుపల్లి కార్యాలయంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను యువగళం ద్వారా గళం వినిపించేందుకు లోకేష్ పాదయాత్రకి అనుమతి ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. జీవో నెంబర్ 2430 ద్వారా పత్రికలు, ఛానల్, సోషల్ మీడియా ను నియంత్రించారు. జీవో 1 ద్వారా ప్రతిపక్షాల గొంతు నలుముతున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు అనిచివేత జీవోలను తీసుకొస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ అరాచకాలను ప్రశ్నిస్తే బతకనివ్వరా అని ప్రశ్నించారు. యువత, రైతులు, మహిళలు, ప్రజలు, ఎదుర్కొంటున్న సమస్యలపై గళం ఎత్తడానికి పాదయాత్ర చేస్తుంటే ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతుంది అన్నారు. పాద యాత్రకు వైసిపి ప్రభుత్వం అనుమతి ఇచ్చిన , ఇవ్వకపోయినా, ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజా బలంతో లోకేష్ అన్న పాదయాత్ర చేసి తీరుతారని నాగార్జున అన్నారు. జగన్మోహన్ రెడ్డి నియంత్రత్వ ధోరణికి ప్రజలు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతారని అన్నారు.

కిడ్నీ బాధితునికి రూ.25వేలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - జామి : మండలంలోని కుమరాం గ్రామానికి చెందిన సారిపల్లి ఈశ్వరరావు గతకొంతకాలంగా రెండు కిడ్నీలు పాడవ్వడంతో తీవ్ర అనా రోగ్యానికి గురయ్యాడు. నిరుపేద అయిన ఈశ్వరరావు ప్రస్తుతం డయాలసిస్ చేయించుకుంటున్నాడు. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ ంటున్న ఈశ్వరరావు పరిస్థితిని తెలుసుకున్న జామిమండలంలోని జెడి వలస సచివాలయ కార్యదర్శి ఆర్.శివకుమారి, దెంకాడ మండలంలోని పినతాడివాడ కార్యదర్శి ఎం.జగదీష్‌లు తమ స్నేహితులు, తోటి ఉద్యోగులతో చర్చించి అందరి సహకారంతో రూ.25 వేలను సేకరించారు. ఈమొత్తాన్ని ఆదివారం కుమరాం సర్పంచ్ పిన్నింటి ఆదిలక్ష్మి, ఎంపిటిసి కంది పద్మావతిల చేతుల మీదుగా కిడ్నీ బాధితుడు ఈశ్వరరావుకు అందజేసారు. ప్రతీ ఒక్కరు ఇటువంటి నిరుపేదకు సహకారం అందించాలని వారంతా కోరారు. ఈకార్యక్రమంలో మండల వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు పిన్నింటి రవికుమార్, వైసీపీ నేత కంది నరసింగరావు, గొడుకొమ్ము కార్యదర్శి ప్రసాద్, స్థానిక విఆర్‌వో కుమరాం విఆర్‌వో రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

శంబర జాతరకు పటిష్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర - మక్కువ : ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవత భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లిగా పేరు గడించిన సంబర పోలమాంబ అమ్మవారి జాతర నేటి నుండి ప్రారంభం కానుంది. సోమవారం తొలే ల ఉత్సవం మంగళవారం సినిమానోత్సవం బుధవారం అంపక ఉత్సవం జరగనుంది ఈ సందర్భంగా దేవాదాయశాఖ ఈవో రాధాకృష్ణ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దాలినాయుడు ఆధ్వర్యంలో భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేపట్టారు గ్రామంలోని చదురుబడి వద్ద అలాగే వనం గుడి వద్ద కూడా పటిష్ట క్యూలైన్లు ఏర్పాటు చేశారు పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పాటు కాబడి మొట్టమొదటి గిరిజన జాతర కావడంతో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తమ శాఖ అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ జాతర విజయవంతమయ్యేల పటిష్ట చర్యలు చేపట్టారు రెవెన్యూ శాఖ తరపున ఆర్డీవో హేమలత పోలీస్ శాఖ తరపున డిఎస్పి సుభాష్ జాతరకు సంబంధించి అన్ని విషయాలపై అప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తున్నారు ఏడాది పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేపట్టారు. జాతర ఏర్పాట్లను మన్యం జిల్లా దేవాదాయ శాఖ డి సి సుజాత ఆదివారం సంబర గ్రామాన్ని సందర్శించి పరిశీలన చేశారు లడ్డు ప్రసాదాలను క్యూలైన్లను టికెట్లు పంపిణీ విధానాలను ఈవో రాధాకృష్ణను అడిగి ఆమె తెలుసుకున్నారు అలాగే ఆన్లైన్ టికెట్ విధానాన్ని కూడా ఆమె పరిశీలించారు ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ కేఎల్ శోభారాణి పాల్గొన్నారు.